క్లుప్తంగా

కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని కొండవాడ, లక్కగూడ గ్రామాల్లో మంగళవారం ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ పథకాలపై, అటవీ హక్కు చట్టం కింద వ్యక్తిగత, కమ్యూనిటీ భూమి నిర్వహణ, వన్‌ధన్ వికాస్ కేంద్రాల సేవలపై ఎల్‌ఈడీ, కళాజాత ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సేంద్రియ ఎరువుల వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏపీసీఎన్ఎఫ్ డీపీఎం పి.షణ్ముఖరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శాంతిభద్రతలను పరిరక్షించాలి

గరుగుబిల్లి: శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా పరిరక్షించాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సిబ్బందికి ఆదేశించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌ను మంగళవారం తనిఖీ చేశారు. స్టేషన్ సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్‌లో రికార్డులను ఆయన పరిశీలించారు. కేసుల వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణ చర్యలపై ఆరా తీశారు. నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలను సూచించారు. రానున్న సాధారణ ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీఐ ప్రసాదరావు, ఎస్సై ఎం.రాజేష్ ఉన్నారు.

ఎన్‌సీసీ యూనిట్ మంజూరు

భామిని: స్థానిక ఏపీ మోడల్ స్కూల్‌కు ఎన్‌సీసీ యూనిట్ మంజూరైందని, 50 మంది విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇస్తున్నట్లు ప్రిన్సిపాల్ రఘుపాత్రుని శివకుమార్ మంగళవారం తెలిపారు. 14వ బెటాలియన్ కమాండెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శారీరక పరీక్షలు పెట్టి ఎన్‌సీసీకి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎన్‌సీసీ యూనిట్‌కు కేర్ టేకర్‌గా స్థానిక ఫిజికల్ డైరెక్టర్ గొర్లె శివరామప్రసాద్ వ్యవహరిస్తారని తెలిపారు. ఎన్‌సీసీ యూనిట్ మంజూరు పట్ల ఎస్ఎంసీ కమిటీ చైర్మన్ నిమ్మల కుమారి, వైస్ చైర్మన్ సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు.

కురుపాంలో ఫైలేరియా సర్వే..

కురుపాం: కురుపాం సచివాలయం పరిధిలో దాసరివీధి, మేదరవీధి, తెలగవీధి, మంతిని వీధి, కిమిడివీధుల్లో మలేరియా సబ్‌యూనిట్ అధికారి ఎస్.నారాయణరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నైట్‌సర్వే నిర్వహించారు. 20 సంవత్సరాలు పైబడిన వారి నుంచి రావాడ రామభద్రపురం పీహెచ్‌సీ వైద్య సిబ్బంది రక్తనమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి మాట్లాడుతూ.. సేకరించిన రక్తపూతలను జిల్లా ఫైలేరియా కేంద్రంలో పరీక్షించనున్నట్లు చెప్పారు. ఎవరికైనా బోధకాలు వ్యాధి ఉన్నట్లయితే వారికి మందులు అందస్తామన్నారు. వైద్యాధికారి చీకటి శంకరరావు, ఎంపీహెచ్ ఈఓ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

పాలకొండ రూరల్: రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు ఇళ్ల వద్దకు వచ్చి రకరకాల శబ్దాలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించి దొంగతనాలు, దోపిడీలకు పాల్పడతారని ఎస్సై బి.శివప్రసాద్ అన్నారు. ఈ తరహా ఘటనలపై ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యంగా చెడ్డీ గ్యాంగ్ సభ్యులు చోరీలకు పాల్పడిన తరహాలో సమీప జిల్లాలో ఘటనలు నమోదు అవుతున్నట్లు సమాచారం అందడంతో ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. చెడ్డీ గ్యాంగ్ ఫోటోలను విడుదల చేశారు. అందులో ఉన్న వ్యక్తులు తారసపడితే సమీప పోలీస్ స్టేషన్‌కు, 100కు సమాచారం అందించాలన్నారు.

అంగన్‌వాడీల సమ్మె నోటీస్

భామిని: అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని అంగన్‌వాడీ వర్కర్ల సంఘం జిల్లా కార్యదర్శి ఎస్.హిమప్రభ అన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ డిసెంబరు 8 నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటున్నట్లు చెప్పారు. ఈ మేరకు భామిని ఐసీడీఎస్ బీసీపీ అధికారి వరలక్ష్మికి మంగళవారం సమ్మె నోటీసులు అందజేశారు. ప్రభుత్వం దృష్టికి డిమాండ్లను తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. మండల శాఖ అధ్యక్ష, కార్యదర్శులు బి.పద్మావతి, సభితా పట్నాయిక్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మత్స్యకార దినోత్సవం

పాలకొండ రూరల్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ఎం.శ్యామ్‌బాబు మాట్లాడుతూ.. ప్రపంచ జనాభాకు అవసరమైన ఆహార ఉత్పత్తుల్లో చేపల పెంపకం ఎంతో ముఖ్యమైనదన్నారు. ఉత్తరాంధ్రా జిల్లాల్లో తీర ప్రాంతం అధికంగా ఉన్నందున చేపల పెంపకం అవగాహన పెంచుకుంటే ఉపాధి మార్గాలు మెరుగుపడతాయని వివరించారు. ఆరోగ్యకర ఆహారంలో చేపలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. ఉపన్యాసకులు ఎ.తిరుపతిరావు, ఐక్యూ కోఆర్డినేటర్ బి.రాజు, ఎం.శాంతి, రాఘవేంద్రనాయుడు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

స్టడీ మెటీరియల్, బ్యాగుల పంపిణీ

సీతంపేట: స్థానిక ప్రభుత్వోన్నత పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు సమాజ్ పరివర్తన ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ మంగళవారం స్టడీ మెటీరియల్, బ్యాగులు పంపిణీ చేశారు. విద్యార్థులు బాగా చదువుకుని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హేమసుందర్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.


కొమరాడ: విక్రంపురంలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న పరీక్షిత్‌రాజు, ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి


పాలకొండ రూరల్: గారమ్మకాలనీలో ఏపీకి జగనే ఎందుకు కావాలో వివరిస్తున్న ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్


పాలకొండ రూరల్: చిన్న మంగళాపురంలో జగన్ ఎందుకు కావాలో వివరిస్తున్న ఎంపీపీ భాను, సర్పంచ్ కళ్యాణి


కురుపాం: మరిపిల్లిలో నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ శెట్టి పద్మావతి

జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ముడిపడి ఉందని ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, వైఎస్సార్‌సీపీ పార్వతీపురం మన్యం జిల్లా అధ్యక్షుడు శత్రుచర్ల పరీక్షిత్‌రాజు అన్నారు. కొమరాడ మండలం విక్రంపురం సచివాలయం వద్ద సర్పంచ్ కళింగ శైలజ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో వారు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిని ప్రజలకు తెలియజేయడంతో పాటు ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలో వివరించారు. 2024 ఎన్నికల్లో మీరంతా జగనన్నకు మద్దతిచ్చి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. అంతకుముందు పార్టీ జెండాను ఎగురవేశారు. పాలకొండ పట్టణంలోని గారమ్మ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ పాల్గొని ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరించారు. అలాగే పాలకొండ, కురుపాం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్


గుమ్మలక్ష్మీపురం: కొండవాడలో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీపీ బీనమయ్య, పార్టీ శ్రేణులు


కొమరాడ: విక్రంపురంలో సంక్షేమ, అభివృద్ధి పనుల డాష్ బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి


భామిని: నేరడి-బిలో సంక్షేమ పథకాల డిస్లే బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు


సీతంపేట: హడ్డుబంగిలో అభివృద్ధి, సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డును పరిశీలిస్తున్న ఎంపీపీ ఆదినారాయణ, తదితరులు


వీరఘట్టం: నడిమికెల్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను ప్రదర్శిస్తున్న అధికారులు, నాయకులు

గడపగడపలో జగన్ నినాదమే..

- సుపరిపాలనకు ఇదే నిదర్శనం
- ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

పాలకొండ రూరల్/పాలకొండ: ఏ గడప తొక్కిన జగన్ నినాదమే వినిపిస్తుండటం వైఎస్సార్‌సీపీ సుపరిపాలనకు నిదర్శనమని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. పట్టణంలోని 17, 19 వార్డుల్లో వైఎస్సార్‌సీపీ నగరపంచాయతీ అధ్యక్షురాలు యందవ రాధాకుమారి, కౌన్సిలర్ దుప్పాడ పాపినాయుడుతో కలిసి మంగళవారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి గడిచిన నాలుగున్నర ఏళ్లలో సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరించారు. స్థానిక సమస్యలపై ఆరా తీశారు. గ్రామ సచివాలయ వ్యవస్థ, గ్రామ వలంటీర్ వ్యవస్థలను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా యువతకు ఉద్యోగాలు కల్పించడంతో పాటు ప్రభుత్వ సేవలను ప్రజల వద్దకు చేరవేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదే అని అన్నారు. నవరత్నాల పేరిట


లబ్ధిదారుకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి

అందుతున్న సంక్షేమం, నాడు-నేడు పేరిట జరుగుతున్న అభివృద్ధిని వివరించారు. రానున్న రోజుల్లో అన్నివర్గాల ప్రజల సంక్షేమానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మరింత అంకితభావంతో కృషి చేయనున్నట్లు తెలిపారు. కుయుక్తులు, కుట్రలు చేస్తున్న టీడీపీ తీరును ప్రజల మధ్యనే ఎమ్మెల్యే ఎండగట్టారు. విశ్వసనీయకు నిలువుటద్దమైన జగనన్నకు మరోమారు పట్టం కట్టాలని, ఆశీర్వదించాలని కోరారు. అంతకుముందు 19వ వార్డులోని అంబేడ్కర్ విగ్రహానికి పాలక మండలి సభ్యులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పట్టణ వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాపరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలమల మన్మథరావు, పాలవలస ధవళేశ్వరరావు, పాలకమండలి సభ్యులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ: డీఐఓ

జియ్యమ్మవలస: ప్రజారోగ్యంపై వైద్య సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ టి.జగన్మోహనరావు అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందిని ఆరా తీశారు. రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకున్నారు. గ్రామాల్లో అందిస్తున్న వైద్య సేవలపై సిబ్బందితో సమీక్షించారు. మాతా శిశు ఆరోగ్యంపై ఎక్కువగా దృష్టి సారించాలని సూచించారు. పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాలు జరిగేలా ప్రోత్సహించాలన్నారు. ప్రతి బుధ, శనివారాల్లో సార్వత్రిక టీకా కార్యక్రమం నిర్వహించాలని, గర్భిణులు, చిన్నారులకు సకాలంలో టీకాలు వేయాలని సూచించారు. అనంతరం వనజ గ్రామంలో గిరిజన సంక్షేమ


వనజ హాస్టల్‌లో విద్యార్థుల ఆరోగ్యాన్ని పరిశీలిస్తున్న డీఐఓ జగన్మోహనరావు

బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు చేశారు. ఆయన వెంట వైద్యాధికారులు డాక్టర్ పి.సాయిప్రసన్న, పి.జగదీష్, సీహెచ్ హైమావతి ఉన్నారు.

సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యం

- కలెక్టర్ నిశాంత్ కుమార్

పాలకొండ రూరల్: ప్రజలకు సురక్షత తాగునీరు అందించటమే లక్ష్యంగా జలజీవన్ మిషన్ పని చేస్తుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. మండలంలోని టీకే రాజపురం, తుమరాడ గ్రామాల్లో జేజేఎం పనులను మంగళవారం ఆకస్మికంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి వారి స్పందన తెలుసుకున్నారు. టీకే రాజపురంలో రూ.30 లక్షలకుపైగా నిధులతో 40వేల లీటర్ల సామర్థ్యం గల రక్షిత పథక నిర్మిస్తున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ ఒ.ప్రభాకరరావు, డీఈఈ పి.ఢిల్లేశ్వరరావు, ఏఈ హెచ్.ప్రవళిక కలెక్టర్‌కు వివరించారు. తుమరాడ గ్రామంలో రూ.12లక్షల నిధులతో పైపులు, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. కుళాయిల ద్వారా వస్తున్న నీటిని కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ పి.శోభారాణి, స్థానిక నాయకులు ఉన్నారు.

- గరుగుబిల్లి: ప్రజలకు జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి తాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ అన్నారు. మండలంలోని దత్తివలస గ్రామంలో జలజీవన్ మిషన్ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనుల పురోగతిపై ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కుళాయిల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు పూర్తిస్థాయిలో తాగునీరు సరఫరా చేయాలని ఆదేశించారు.


తుమరాడలో మంచినీటి కుళాయిలను పరిశీలిస్తున్న కలెక్టర్ నిశాంత్ కుమార్

ఆదర్శంగా 'జీవా' పంటల సాగు

గుమ్మలక్ష్మీపురం: జట్టు ట్రస్ట్, నాబార్డ్ సహకారంతో పైలెట్ ప్రాజెక్ట్‌గా నిర్వహిస్తున్న 'జీవా' కార్యక్రమం ద్వారా చేపడుతున్న పంటల సాగు ఆదర్శంగా ఉన్నాయని నాబార్డ్ కన్సల్టెంట్ సతీష్ అన్నారు. మండలంలోని రాయగడ జమ్ము, గొరడ, పెంగవ, వల్లాడ గ్రామాల్లో 'జీవా' ప్రాజెక్టులో భాగంగా మామిడి మొక్కలలో అంతర పంటలుగా సాగు చేస్తున్న పంటలను, నాటుకోళ్ల పెంపక కేంద్రాన్ని నాబార్డ్ డాక్యుమెంటర్ హర్ష్ కమాత్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. పంటల సాగు విధానం, రైతుల అనుభవాలను చిత్రీకరించారు. అలాగే సేంద్రియ ఎరువులు, కషాయాల తయారీని పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు జట్టు ట్రస్ట్ చేస్తున్న కృషిని అభినందించారు. మాతోట జీవా కమిటీ అధ్యక్షుడు తాడంగి జమ్మయ్య, జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, కో-ఆర్డినేటర్ ప్రభోధ్, రిసోర్స్‌పర్సన్ పేకాపు మురళి, పువ్వల రామారావు తదితరులున్నారు.


రాయగడ జమ్ములో సాగు చేస్తున్న పంటలను పరిశీలిస్తున్న నాబార్డ్ కన్సల్టెంట్ సతీష్

సంక్షిప్తంగా..

నేడు భూమి పట్టాల పంపిణీ

వీరఘట్టం: మండలంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 135 మంది లబ్ధిదారులకు 95 ఎకరాల భూమిని బుధవారం పంపిణీ చేయనున్నట్లు తహసీల్దార్ చందక సత్యనారాయణ మంగళవారం తెలిపారు. ఎన్నో ఏళ్లుగా అసైన్డ్ భూములు సాగుచేస్తున్న వీరికి ప్రభుత్వ ఆదేశాల మేరకు డీకేటీ పట్టాలు ఇచ్చి భూమిపై హక్కు కల్పించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ చేతుల మీదుగా కత్తులకవటి, అడారు, తూడి గ్రామాలకు చెందిన రైతులకు పట్టాలు అందజేయనున్నట్లు తెలిపారు.

విత్తనోత్పత్తి క్షేత్రాల పరిశీలన

సీతంపేట: స్థానిక వ్యవసాయ పరిశోధన స్థానాన్ని పాలక మండలి సభ్యులు డి.సాయిలక్ష్మి, గురుమూర్తి పరిశీలించారు. క్షేత్రంలో చేస్తున్న వ్యవసాయ పరిశోధనలపై ఆరాతీశారు. కేంద్రానికి కావాల్సిన సదుపాయాలపై సిబ్బందితో చర్చించారు. వారు సూచించిన అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి, వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. సైంటిస్టులు సీతారాం, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ఎగువ తాడికొండలో ఉచిత వైద్య శిబిరం

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని ఎగువ తాడికొండ గ్రామంలో మంగళవారం రాఫా ఫౌండేషన్, మధుశ్రీ హెల్త్ కేర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్, మోకాళ్లు, నడుం నొప్పులతో పాటు చర్మవ్యాధులు, జ్వరం, జలుబు, దగ్గు వంటి సాధారణ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు మధుశ్రీ హెల్త్ కేర్ (క్లినిక్) వైద్యుడు రవికుమార్ వైద్యపరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు.

సీవీరామన్‌కు నివాళి

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో మంగళవారం సీవీరామన్ వర్ధంతి నిర్వహించారు. హెచ్ఎం ఎ.లిల్లీరాణి, ఉపాధ్యాయులు రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన ప్రయోగాలు, వాటి ఆవశ్యకతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.

ఎంపీడీఓగా రమేష్‌కుమార్

కురుపాం: మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎఫ్ఏసీ)గా ఈఓపీఆర్డీ జి.రమేష్ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఎంపీడీఓగా విధులు నిర్వహించిన వి.వి.శివరామప్ప మూడు రోజుల కిందట గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన స్థానంలో రమేష్‌ను నియమిస్తూ జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

పీహెచ్‌సీ వైద్యాధికారిగా జగదీష్

జియ్యమ్మవలస: స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారిగా డాక్టర్ జగదీష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో పార్వతీపురం ఏరియా ఆస్పత్రిలో సేవలందించారు.

బోధన మెరుగుపర్చుకునేలా శిక్షణ

పాలకొండ రూరల్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మరింత మెరుగ్గా బోధన అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తోందని డీఐఈఓ, ఎంఈఓ పి.కృష్ణమూర్తి అన్నారు. స్థానిక పెద్దకాపువీధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మంగళవారం ఆయన పర్యవేక్షించారు. జిల్లా పరిశీలకులు కె.జనార్దనరావు నేతృత్వంలో డీఆర్‌పీలు ధనుంజయ నాయుడు, టి.సూర్యనారాయణ, యోగీష్‌కుమార్ తదితరులు శిక్షణ ఇచ్చారు. సరళమైన పద్ధతిలో విద్యార్థులకు విపులంగా ఎలా బోధించాలో వివరించారు. కార్యక్రమంలో పాలకొండ, వీరఘట్టం మండలాలకు చెందిన ఆంగ్ల, తెలుగు ఉపాధ్యాయులు 40 మంది పాల్గొన్నారు.

అభ్యసనాభివృద్ధిపై శిక్షణ

సీతంపేట: స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అభ్యాసనాభివృద్ధిపై ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ ఈఓ లిల్లీరాణి మాట్లాడుతూ.. ఇక్కడ నేర్చుకున్న అంశాలను బోధనలో అన్వయించుకుని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని సూచించారు. కార్యక్రమంలో ముగ్గురు డీఆర్‌పీలు, 54 మంది తెలుగు అధ్యాపకులు పాల్గొన్నారు.


పాలకొండ రూరల్: మాట్లాడుతున్న డీవైఈఓ కృష్ణమూర్తి

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి

కొమరాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి అన్నారు. మండలంలోని పరుశురాంపురం గ్రామ సచివాలయాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కళింగ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదరిక నిర్మూలనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకుంటున్న చర్యలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని మిగతా రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమాన్ని ప్రజల వద్దకు చేరవేశారన్నారు. పార్టీలు చూడకుండా పక్షపాతం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఇస్తున్న ఏకైక ప్రభుత్వం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వమని పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పరీక్షిత్‌రాజు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత పరిపాలన సౌలభ్యం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకుని వచ్చి ప్రతి సంక్షేమ పథకాలు వలంటీర్ల ద్వారా నేరుగా ఇంటికే చేరుతున్నాయని అన్నారు. అన్ని సంక్షేమ పథకాల్లో మహిళల పేరుపై మంజూరు చేస్తూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళా పక్షపాతిగా పేరుగాంచారన్నారు. రానున్న ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి శ్యామల, జెడ్పీటీసీ ద్వారపురెడ్డి లక్ష్మీ, వైస్ ఎంపీపీ నంగిరెడ్డి శరత్‌బాబు, పార్టీ మండల కన్వీనర్ ద్వారపురెడ్డి జనార్దనరావు, నాయకులు కళింగి మల్లేశ్వరరావు, డాక్టర్ శెట్టి మధుసూదనరావు, కొమరాడ, శివిని పీఏసీఎస్ అధ్యక్షుడు మరడాన సూరపునాయుడు, పప్పల గోపాలకృష్ణ, సర్పంచ్ జెంజేటి ఇందిరమ్మ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పరీక్షిత్‌రాజు

మత్స్యకారుల సంక్షేమానికి చర్యలు

గరుగుబిల్లి: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎంపీపీ ఉరిటి రామారావు, జెడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాపూజీనాయుడు అన్నారు. ప్రపంచ మత్స్యకార దినోత్సవం సందర్భంగా మండలంలోని గరుగుబిల్లి, దళాయివలస, ఉల్లిభద్ర గ్రామాల్లోని చెరువుల్లో మంగళవారం చేపపిల్లలను విడిచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మత్స్యకారులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం సబ్సిడీపై చేపపిల్లలు, ఫిష్ ఆంధ్రా హబ్‌లను, వాహనాలను మంజూరు చేస్తోందన్నారు. కార్యక్రమంలో మత్స్యశాఖధికారి వి.తిరుపతయ్య, స్థానిక సర్పంచ్ కె.ఇందుమతి, మత్స్యసంఘ నాయకులు లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.


జగన్నాథ పట్నాయక్ చెరువులో చేపపిల్లలను విడిచిపెడుతున్న ఎంపీపీ రామారావు

హస్తకళలను ప్రోత్సహిద్దాం..

పాలకొండ: నైపుణ్యాత్మకతకు నిదర్శనమైన హస్తకళలను ప్రోత్సహిద్దామని సత్యసాయి జూనియర్ కళాశాల కరస్పాండెంట్ డి.వెంకటరమణ అన్నారు. కళాశాలలో విజయవాడకు చెందిన హస్తకళా సేవా కేంద్రం, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ సౌజన్యంతో వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు మంగళవారం బహుమతులు అందించారు.